01ATP02F_01ATP02F.qxd 02-10-2023 PM 10:57 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 03 అక్టోబర్ 2023 పేజీలు : 04

అర్హతలను మరచి వైద్యం..

ప్రాణాలతో చెలగాటం..!

❖ పుట్టగొడుగుల్లా ఆర్ఎంపీల దవాఖానాలు..! ❖ నిర్లక్ష్యపు మత్తులో జిల్లా వైద్యాధికారులు..!

తాడిపత్రి, అక్టోబరు2, ప్రభాతవార్త

జిల్లాలో చాలా మంది ఆర్ఎంపీ వైద్యులు తమ అర్హతలను మరచి చికిత్సలందిస్తూ రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. సరైన పరి జ్ఞానం లేకున్నా కొందరు 'శంకర్‌దాదా ఎంబీబీఎస్' తరహాలో వైద్యం అందిస్తూ రోగుల నుంచి డబ్బులు దండుకుంటున్నారు. తమ వద్దకు వచ్చే రోగులకు మోతాదుకు మించి మందులు రాయిస్తూ నిలువు దోపిడీ చేస్తున్నారు. కొందరు ఆర్ఎంపీలు నిబంధనలకు వ్యతిరేకంగా గర్భస్రావాలు చేస్తూ భ్రూణహత్యలకు సైతం పాల్పడుతున్నారు. మారుమూల గ్రామాలను పక్కన పెడితే తాడిపత్రి, యాడికి, రాయలచెరువు, పెద్దపప్పూరు, పెద్దవడుగూరు లాంటి ప్రధాన కేంద్రాల్లోనే గుట్టుచప్పుడు కాకుండా చేస్తూనే ఉన్నారు.

ఇక్కడ ఇటీ పరిస్థితి..!

తాడిపత్రి పట్టణంలో గతంలో వైద్యాధికారులు దాడులు చేసి మూసి వేసిన ఓ ఆర్ఎంపీ క్లినిక్ కొద్దిరోజులకే తిరిగి ప్రారంభమై ప్రజల ప్రాణా లతో చెలగాటమాడుతుండటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

ః యాడికి పట్టణంలో చెన్నకేశవస్వామి ఆలయం ముంగిట ఓ ఆర్ఎంపీ వైద్యుడు అర్హతకు మించి చేసిన వైద్యంతో ఓ మహిళకు ప్రాణాంతకంగా మారింది. ఆ మహిళ బంధువులు గతంలో దాడికి దిగడంతో స్థానిక నాయకుని ఎదుట పంచాయతీ చేసుకొని పరిహారం పొందడం జరిగింది.

ః రాయలచెరువులోని ఓ ఆర్ఎంపీ తన అర్హతకు మించి ఓ మహిళకు కాన్పు చేయడానికి ప్రయత్నించడం, కాన్పు మధ్యలోనే తనకు చేతకాదని చేతులెత్తేయడం, 108లో తరలిస్తుండగా మార్గ మధ్యంలోనే తల్లీ బిడ్డ ప్రాణాలు గాలిలో కలసిపోవడం అప్పట్లో సంచలనం కలిగించింది. కొందరు గ్రామపెద్దలు జోక్యం చేసుకొని ఆ ఆర్ఎంపీని వెనకేసుకొని వచ్చి 'పంచాయితీ'తో గండం గట్టెక్కించారు.

ః సదరు ఆర్ఎంపీ తన చికిత్సలను కొనసాగిస్తున్నా..మరో వైద్యున్ని పిలిపించి తన క్లినిక్‌లో శస్త్రచికిత్సలు చేయిస్తున్నా పట్టించుకునే నాథుడే లేరనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల ఓ డిప్యూటీ డీఎంహెచ్‌వో స్థాయి అధికారి ఈ క్లినిక్‌ను సందర్శించి స్నేహపూర్వకంగా కలసివెళ్లడం మరిన్ని అనుమానాలకు తావిస్తోంది.

ః యాడికి, పెద్దపప్పూరు, పెద్దవడుగూరు, ప్యాపిలి మండలాల నుంచి పురుగుల మందు గాని, విషద్రావకం కాని తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్న కేసులు ఏవైనా రాయలచెరువుకు రావాల్సిందే. ఇక్కడ ఒక్కో కేసుకు కొందరు ఆర్ఎంపీ వైద్యులు రూ. 18 వేలు నుంచి రూ. 20 వేల వరకు ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. ఇంతా చేసి ప్రాణాలకు గ్యారెంటీ లేదని తెల్లకాగితాల మీద సంతకాలు సేకరిస్తుండటం చూస్తుంటే జిల్లా వైద్యాధికారులు ఏ స్థాయిలో పర్యవేక్షిస్తున్నారో ఇట్టే అర్థమవుతోంది.

ః గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ సమయం అందుబాటులో ఉంటారనే ప్రజల అవసరాన్ని తమకు అవకాశంగా మార్చుకుంటున్న కొందరు ఆర్ఎంపీలు.. ఔషధ దుకాణాలతో 12% నుంచి 15% వరకు కమిషన్ల రూపంలో లాక్కొని రోగుల మీద భారం మోపి జేబులు నింపుకుంటున్నారు. ఆర్ఎంపీ వైద్యుల క్లినిక్ అద్దెలు, ఇంటి అద్దెలు మందుల దుకాణాల వారే భరిస్తూ ఆ భారాన్ని మందుల రూపంలో రోగుల నుంచి రాబడుతుండటం సర్వత్రా విమర్శలకు దారితీస్తోంది.

అర్హతకు మించి..!

ప్రజలకు చేరువలో ఉండి ప్రథమ చికిత్సలు మాత్రమే అందించాల్సిన ఆర్ఎంపీ వైద్యుల్లో కొందరు ఎంబీబీఎస్ డాక్టర్లలా చెలామణి అవుతున్నారు. ప్రధాన కూడళ్లలో క్లినిక్‌లు ఏర్పాటు చేసి దర్జాగా వైద్య వృత్తిని కొనసాగిస్తున్నారు. కార్పోరేట్ ఆసుపత్రుల్లో గర్భస్రావాలు చేయడం నేరమని ముందుకు రాకపోవడంతో కొందరు ఆర్ఎంపీ వైద్యులు ఈ వ్యవహారాన్ని నడుపుతున్నారు. అవసరం లేకున్నా కొందరు ఆర్ఎంపీ వైద్యులు తమ కమిషన్ల కోసం పలు నిర్ధారణ పరీక్షలను చేయిస్తున్నారు. నిర్ధారణ కేంద్రాల యజమానులతో కుమ్మక్కై నాలుగైదు రకాల నిర్ధారణ పరీక్షలు చేయిస్తూ వీటికి అయ్యే ఖర్చులో సగం తమకు చేరేలా వ్యవహారం నడిపిస్తున్నారు.

కొందరు ఆర్ఎంపీల నిర్వాకంతో వైద్యం వికటించిన సందర్భాలెన్నో ఉన్నా రోగుల అమాయకత్వం కారణంగా అవి బయటకి పొక్కడం లేదు. గ్రామీణ స్థాయిలో ఆర్ఎంపీల వద్ద సాగుతున్న నిర్వాకాలపై వైద్యాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో వారు ఆడిందే ఆట పాడిందే పాట అన్న చందంగా పరిస్థితి దాపురించింది. ఇప్పటికైనా జిల్లా వైద్య ఉన్నతాధికారులు వీటిపై దాడులు నిర్వహించి పేదల వ్యయ ప్రయాసలను తగ్గించాలని పలువురు బాధితులు కోరుతున్నారు.

నేటి యువతరం మహాత్ముడిని ఆదర్శంగా తీసుకోవాలి

- చంద్రబాబు అవినీతిపై ఈలలు, డప్పుల మోతలు చేపట్టాలి - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

మహాత్మా గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే, నేతలు

అనంతపురం సిటీ, అక్టోబర్ 2 ప్రభాతవార్త

నేటి యువతరం మహాత్మా గాంధీని ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగు జాడల్లో నడవాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని జిల్లా వైకాపా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గాంధీ జయంతి వేడుకల్లో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, ఎంపి తలారి రంగయ్య, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి, ప్రేమ మార్గాలు ఎప్పటికీ ఆదర్శనీయమన్నారు. గాంధీజీ కలలు కన్న కలలను నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆచరణలో అమలు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో గడప వద్దకే అవినీతి రహితంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. అందుకు భిన్నంగా గత ఐదేళ్ల టీడీపీ పాలనలో అడుగడుగునా అవినీతికి నాటి పాలకులు పాల్పడి ప్రజాసంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని వివరించారు. చంద్రబాబు అవినీతిపై విచారణ చేస్తుంటే రోగాలన్నీ దాచిపెట్టుకుని ఒక్కసారిగా బయటపడితే ఎలా ఉంటుందో అలాంటి పరిస్థితిని చంద్రబాబునాయుడు ఎదుర్కొంటున్నారని ప్రస్తుతం చంద్రబాబు అవినీతిపై ట్రీట్‌మెంట్ తరహాలో చికిత్స అందుతోందని మరింత అవినీతి బయటపడే అవకాశం ఉందని స్పష్టం చేశారు. చంద్రబాబునాయుడు ముమ్మాటికి అవినీతి పరుడేనని, అందుకు తగ్గ శిక్ష అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు హయాంలో అవినీతికి సహకారం అందించిన వారు విదేశాలకు పారిపోయారని విమర్శించారు. టీడీపీ నేతలు ఈలలువేయడాలు, మోతలు మోగించడాలు అవినీతికి పాల్పడ్డ చంద్రబాబు ఇంటి వద్ద చేసి విదేశాలకు పారిపోయిన వారిని దమ్ముంటే వెనక్కి రప్పించాలని సవాల్ విసిరారు. యువగళం పాదయాత్రలో కార్యకర్తలను రెచ్చగొట్టి ఎన్ని కేసులు ఉంటే అన్నిపదవులు ఇస్తామని నారా లోకేష్ వ్యాఖ్యలు చేశారని, వారి దాకా కేసులు వస్తే ఢిల్లీకి వెళ్లి దాక్కుని గిలగిలలాడుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో జరిగిన అవినీతి సొమ్ము అంతా నారా కుటుంబం వద్ద ఉందని ఆయన ఆరోపించారు. స్కిల్ వెడలప్‌మెంట్ కేసు కాకుండా ఇన్నర్ రింగ్‌రోడ్డు, రాజధానిపేరిట అవినీతి వంటి మరిన్ని కేసులు బయటికి వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఏలూరు స్కాం నుంచి ఓటుకు నోటు వంటి వాటిలో కూడా చంద్రబాబు ప్రమేయం బయటపడుతుందన్నారు. అవినీతి చేసిన చంద్రబాబును అరెస్టు చేస్తే వయస్సుతో ముడిపెట్టడం సమంజసం కాదన్నారు. చంద్రబాబునాయుడు అవినీతిని ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్తామని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులతోపాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై రైతులు ఆసక్తి కనపరచాలి

- ప్రభుత్వం అన్ని రకాల ప్రోత్సాహకాలు అందిస్తోంది - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి

సేంద్రీయ వ్యవసాయంలో పరిశీలిస్తున్న రాష్ట్ర ప్రభుత్వప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి

మడకశిర టౌన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త

మడకశిర నియోజకవర్గంలో రసాయనిక ఎరువులు, మందులకు స్వస్తి పలుకుతూ నియోజకవర్గంలో అధిక శాతం మంది రైతులు ప్రకృతి వ్యవసాయం బాట పట్టారని, రాష్ట్ర ప్రభుత్వం వారికి అనేక ప్రోత్సాహకాలు అందజేయడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మడకశిర మండల పరిధిలోని గోవిందపురం, రొళ్ల మండలం ఆర్.వడ్రహట్టి గ్రామ సమీపాన రైతులు నాగరాజు, హనుమంతరాయ, కరియమ్మలు ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేసిన కంది, అలసంద, ఆముదం, అనప, గోరు చిక్కుడు ఇతర అంతర పంటలను, గోవిందపురంలో అనిత లక్ష్మి 5 ఎకరాల్లో అంతర పంటలను, నీలకంఠాపురంలో మోహన్‌దాస్ మూడు ఎకరాల అంతర్ పంటలను ప్రభుత్వ చీఫ్ సెక్రెటరీ జవహర్‌రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తిప్పేస్వామి, జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, సబ్ కలెక్టర్ కార్తిక్, రైతు సాధికార సంస్థ వైస్ చైర్మన్ విశ్రాంతి ఐఎఎస్ అధికారి విజయ్‌కుమార్, ఎస్పీ మాధవరెడ్డి, వ్యవసాయసలహా మండలి చైర్మన్ రమణారెడ్డి, జడ్పిటిసి అనంతరాజు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. ప్రకృతి వ్యవసాయం సాగుపై ఆరాతీశారు. రైతులు చేసిన పంటల సాగు గురించి వివరించిన అనంతరం ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. రైతులు ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యం ఇవ్వడం నిజంగా అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో ఇలాగే మరింత మంది ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు అడుగులు వేయాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించే దిశగా ప్రకృతి వ్యవసాయాన్ని రైతులు సాగు చేసి అధిక లాభాలను అర్జించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అభివృద్ధి అధికారి సుబ్బారావు, డిపిఎం లక్ష్మానాయక్, ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్, జిల్లా అగ్రిగోల్డ్ మెంబర్ హనుమంతరెడ్డి, ప్రకృతి వ్యవసాయ పంట సాగు చేస్తున్న రైతులు నాగరాజు, కరియమ్మ, అనుమప్ప, నరసింహమూర్తి, తిమ్మరాజు, అనిత, ఎంపిపి కవిత, డ్వామా పిడి రామాంజినేయులు, డిఆర్‌డిఏ పిడి నరసయ్య, డిఎల్‌డిఓ శివారెడ్డి, డిపిఓ విజయ్‌కుమార్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.శుభదాస్, రొళ్ల ఎంపిడిఓ ఆజాద్, తహశీల్దారు హసీనా సుల్తానా, మడకశిర తహశీల్దారు మూర్తవలి, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు జడ్‌పిఎస్‌ఎస్ రమేష్ ఇతరులు పాల్గొన్నారు.

రైతులతో చర్చిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి

వెహికల్స్ లేక...తనిఖీలు నిల్...!

❖ ఎఫ్ఏవో, జీసీడీవోలకు మాత్రమే వెహికల్స్
❖ఎఫ్ఏవోకు వెహికల్ ఉన్నా ప్రయోజనం శూన్యం
❖ వెహికల్స్ ఏర్పాటు చేయాలని ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిన ఎస్పీడీ
❖ తెలిసినా పట్టించుకోని సమగ్రశిక్ష ఏపీసీ

సమగ్రశిక్ష కార్యాలయం (ఫైల్)

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త

కేజీబీవీలు, ఎంఆర్‌సిలు, స్కూల్స్, భవిత కేంద్రాలను నిత్యం తనిఖీలు చేయాల్సిన సెక్టోరియల్స్, అసిస్టెంట్ సెక్టోరియల్స్‌కు వెహికల్స్ లేక తనిఖీలకు వెళ్ళడం లేదు. ఎఫ్ఏవో, జీసీడీవోకు వెహికల్స్ ఉన్నాయి. కానీ...జీసీడీవో మాత్రమే తనిఖీలకు వెళ్తుంది. ఎఫ్ఏవో ఒక్క రోజు కూడా తనిఖీలకు వెళ్ళకపోవడం గమనార్హం. వెహికల్స్ ఏర్పాటు చేయాలని ఎస్పీడీ ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ ఏర్పాటు చేయడానికి ఏపీసీ ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి.

అనంతపురం జిల్లా సమగ్రశిక్షలో డీపీసీ (డీఈవో), ఏపీసీ, ఎఫ్ఏవో, జీసీడీవో, ఏఎంవో, అలెస్కో, సిఎంవో, ఐఈడీ, ప్లానింగ్ విభాగాలున్నాయి. ప్రతి విభాగానికి వెహికల్స్ సౌకర్యం కల్పించాల్సి వుంది. సెక్టోరియల్స్, అసిస్టెంట్ సెక్టోరియల్స్ వెహికల్స్‌లో నెలకు దాదాపు 15 రోజులు కేజీబీవీలు, పాఠశాలలు, భవిత కేంద్రాలు, ఎంఆర్‌సిలను తనిఖీలు చేసి ఉన్నతాధికారులకు నివేదికలు అందజేయాల్సి వుంది. కానీ సప్రస్తుతం ఎఫ్ఏవో (వైట్ బోర్డు) వెహికల్‌ను నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసుకుంది. ఎల్లో బోర్డు వెహికల్‌ను మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని నిబంధన వుంది. అయినా కూడా ఆమె ఏ ఒక్క రోజు కూడా తనిఖీలకు వెళ్ళకుండా....కేవలం ఇంటి నుంచి ఆఫీసుకు, ఆఫీసు నుంచి ఇంటికి మాత్రమే వినియోగిస్తుందని పలువురు ఉద్యోగులు చెబుతున్నారు. ఇక జీసీడీవో మాత్రమే రెగ్యులర్‌గా తనిఖీలకు వెళ్తుంది. ఇక మిగిలిన సెక్టోరియల్స్, అసిస్టెంట్ సెక్టోరియల్స్‌కు కూడా వెహికల్స్ సౌకర్యం ఏర్పాటు చేయాలని ఇటీవల ఎస్పీడీ ఉత్తర్వులు జారీ చేశారు. కానీ ఆ ఉత్తర్వుల ప్రకారంగా ఏపీసీ వెహికల్స్ ఏర్పాటు చేయడానికి.నేటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని చూస్తూ ఆయన ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. కనీసం ఉన్న ఎఫ్ఏవో, జీసీడీవో వెహికల్స్‌ను మిగతా సెక్టోరియల్స్, అసిస్టెంట్స్ సెక్టోరియల్స్ కూడా వినిగించుకోవాలని ఏపీసీ స్పష్టంగా ఆదేశాలు జారీ చేయకపోవడం గమనార్హం. జీసీడీవో వెహికల్స్‌ను ఇతర సెక్టోరియల్స్, అసిస్టెంట్ సెక్టోరియల్స్ అప్పుడప్పుడు మాత్రమే వినియోగించుకుంటున్నారు. ఎప్పుడూ ఖాళీగా ఉండే ఎఫ్ఏవో వైట్‌బోర్డు వెహికల్ ను ఏ ఒక్కరు వినియోగించడం లేదు. ఆ వెహికల్ ఎఫ్ఏవోకు తప్ప మిగిలిన ఏ ఒక్క అధికారికి కూడా ఉపయోగపడం లేదన్నది అందరికి తెలుసు. దీంతో చేసేదేమిలేక అసిస్టెంట్ అలెస్కో గోవిందురెడ్డి ఇటీవల తన సొంత వెహికల్స్‌లోనే తనిఖీలకు వెళ్ళినట్లు తెలిసింది. ఈ విషయాలు ఏపీసీకి తెలిసినప్పటికీ వెహికల్స్ ఏర్పాటు చేయడానికి ఎందుకు చర్యలు తీసుకోలేకపోతున్నారో అర్థం కావడం లేదు. కనీసం ఇప్పటికైనా ఏపీసీ నిర్లక్ష్యం వీడి ఎస్పీడీ ఆదేశాల మేరకు అన్ని విభాగాలకు వెహికల్స్ ఏర్పాటు చేయాలని, ఎఫ్ఏవో ఏర్పాటు చేసుకున్న వైట్ బోర్డు వెహికల్స్‌ను తొలగించి ఆ స్థానంలో ఎల్లో బోర్డు వెహికల్ ఏర్పాటు చేయాలని పలువురు ఉద్యోగులు కోరుతున్నారు. అయితే దీనిపై సమగ్రశిక్ష ఉన్నతాధికారులు ఏమాత్రం స్పందిస్తారన్నది వేచి చూడాల్సిందే. ఈ విషయాలపై వివరణ అడిగేందుకు ఏపీసీ-డీఈవో వి.నాగరాజుకు వార్త విలేఖరి సోమవారం సాయంత్రం 5ః16 గంటలకు ఫోన్ చేయగా ఆయన స్పందించలేదు.

అహింస వాది జాతిపిత మహాత్మా గాంధీ.. హింసావాది జగన్‌మోహన్‌రెడ్డి

- సత్యమేవ జయతే ఏడవ రోజు కొనసాగిన రిలే దీక్షలు
- మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన టీడీపీనేత పిజెఆర్

నివాళులు అర్పిస్తున్న పెరుమాళ్ల జీవానందరెడ్డి

అనంతపురం, అక్టోబర్ 2 ప్రభాతవార్త బ్యూరో

అహింసా వాది మహాత్మా గాంధీ 154వ జయంతిని పురస్కరించుకుని చిత్రపటానికి టీడీపీ సీనియర్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నారాచంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు, రిమాండ్‌పై అనంతపురం తపోవనంలో గుంతకల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి ఆయన కార్యాలయంలో చేపట్టిన రిలే దీక్షలు సోమవారం 7వ రోజుకు చేరుకుంది. బాబుని వెంటనే విడుదలచేయాలి, సీఎం డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. కళ్లకు గంతలు కట్టుకుని నిరన తెలిపారు. పెరుమాళ్ల జీవానందరెడ్డ మాట్లాడుతూ.. అహింస వాది జాతిపిత మహాత్మా గాంధీ, హింసావాది జగన్‌మోహన్‌రెడ్డి అని బ్రిటీష్ వారి పరిపాలన నుంచి స్వాతంత్ర్యం తెచ్చిన వ్యక్తులలో మహాత్మా గాంధీ ఒకరు అని ఆయన తెచ్చిన స్వాతంత్ర్యాన్ని జగన్‌మోహన్‌రెడ్డి బ్రిటీష్ పాలన మాదిరి పరిపాలిస్తున్నారని ప్రతిపక్ష నేతలపై కక్ష పూర్వకంగా తప్పుడు కేసులు పెడుతున్నారన్నారు. రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తూ రౌడీ పాలన ఆంధ్రప్రదేశ్‌లో కొనసాగుతుందన్నారు. ఇప్పటికైనా చేసిన తప్పులను జగన్‌మోహన్‌రెడ్డి ఒప్పుకుని రాజ్యాంగం పరంగా న్యాయపరంగా బాబుకి క్షమాపణలు చెప్పి మా అధినేత బాబుని విడుదల చేయాలన్నారు. ఈ నాలుగున్నర సంవత్సరాలలో ఇసుక మాఫియా, లిక్కర్ మాఫియా, భూదందాలు ఎక్కువయ్యాయన్నారు. రైతన్నలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని రైతుల పార్టీ అని చెప్పుకుంటున్న జగన్‌రెడ్డి రైతులకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కదిరిలో ఎన్ఐఏ అధికారుల దాడులు

- కుటాగులకు చెందిన వ్యక్తి అదుపులోకి
- పిస్తోల్‌తోపాటు 14 రౌండ్ల బుల్లెట్లు స్వాధీనం

4లో...

న్యాయం జైల్లోఉంది.. అన్యాయం పాలన సాగిస్తోంది

- మాజీ మంత్రి పరిటాల సునీత వ్యాఖ్యలు

నిరసన దీక్ష చేస్తున్న పరిటాల సునీత టీడీపీ నేతలు

అనంతపురం, అక్టోబర్ 2 ప్రభాతవార్త బ్యూరో

మహాత్ముడు జన్మించిన రోజున దేశమంతా పండుగ చేసుకుంటుంటే.. ఏపిలో మాత్రం దుర్మార్గపు పాలనకు వ్యతిరేకంగా దీక్షలు చేయాల్సిన దుస్థితి వచ్చిందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా అనంతపురం రూరల్ పరిధిలోని సిండికేట్ నగర్‌లో పార్టీ అధిష్టానం పిలుపు మేరకు ఆమె సత్యమేవ జయతే దీక్ష చేపట్టారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మరోవైపు సీపీఐ, జనసేనతోపాటు ప్రముఖ న్యాయవాదులు గురుప్రసాద్, విజయ్‌కుమార్‌ల బృందం, డిస్మిస్‌కు గురైన ఏఆర్ కానిస్టేబుల్ ప్రకాష్ వివిధ కుల సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. తాను ప్రభుత్వాన్ని ప్రశ్నించానన్న కారణంతోనే డిస్మిస్ చ ఏశారని, చట్టంలో ఎలాంటి తప్పిదాలు జరుగుతున్నాయన్నది ఆయన వివరించారు. మరోవైపు లాల్ గురుప్రసాద్ మాట్లాడుతూ.. టీడీపీ నాయకులపై ఎలాంటి అక్రమ కేసులు నమోదైనా, ఒక్క రూపాయి తీసుకోకుండా ఉచితంగా వాదిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పరిటాలసునీత మాట్లాడుతూ.. రాష్ట్రంలో జగన్‌పాలనకు వ్యతిరేకంగా అన్ని వర్గాల వారు తమకు మద్దతు తెలుపుతున్నారన్నారు. చంద్రబాబు అరెస్టుతో ఎవరూ భయపడవద్దని ఆయన త్వరలోనే నిజాయితీ నిరూపించుకుని బయటకు వస్తారన్నారు. న్యాయం ఇప్పుడు జరగకపోవచ్చు కానీ ఏదో ఒక రోజు న్యాయం గెలిచి తీరుతుందని, అది గాంధీజీ నమ్మిన సిద్ధాంతమని సునీత అన్నారు.

మహాత్ముడి బాటలో నడవాలి : జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 2 ప్రభాతవార్త

జాతిపిత మహాత్మాగాంధీ బాటలో మనమందరం నడవాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పిలుపునిచ్చారు. జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా సోమవారం అనంతపురం నగరంలోని పాతవూరు గాంధీ సర్కిల్‌లోని మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ ఘనంగా నివాళులు అర్పించారు. అంతకుమునుపు మహాత్మాగాంధీ విగ్రహానికి అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, జెడ్‌పిచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఆర్టీసి రీజనల్ డైరెక్టర్ మంజుల, అహుడా చైర్మన్ మహాలక్ష్మీ శ్రీనివాస్, నగరపాలక సంస్థ డిప్యూటి మేయర్ కోగటం విజయభాస్కర్‌రెడ్డి, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అందరికీ మహాత్మాగాంధీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా ఆ మహనీయుడిని తలచుకోవడం జరుగుతోందన్నారు. ఇప్పుడు మనం స్వాతంత్ర్య స్వేచ్ఛ, గాలి పిలుస్తున్నామంటే అది ఎంతో మంది మహనీయులు పెట్టిన భిక్ష అన్నారు. గాంధీ నేర్పించిన సిద్ధాంతాలు, స్వాతంత్ర్యం కోసం పోరాడడం, వ్యక్తిగతంగా ఉన్నతమైన ఆలోచనలు, విలువులను బావితరాలకు అందించారని, వాటిని పాటించాలన్నారు. ప్రజాస్వామ్య దేశంలో 75 సంవత్సరాలు అయినా వివిధ మతాలు, వివిధ రకాల సంస్కృతి, సాంప్రదాయాలు వున్నా ఏకత్వం, భిన్నత్వం అనే భావనతో దేశభక్తి ఎక్కడ చెక్కుచెదరకుండా వుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో నగరపాలక సంస్థ కమీషనర్ భాగ్యలక్ష్మి, మాజీ ఎడిసిసి బ్యాంకు చైర్మన్ పామిడి వీరాంజనేయులు, తహశీల్దార్ శ్రీధర్‌మూర్తి, పలువురు ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న కలెక్టర్, నగరపాలక సంస్థ కమీషనర్

02ATP27_02ATP27.qxd 02-10-2023 PM 10:12 Page 1

జాతిపితకు ఘన నివాళులు

జాతిపిత విగ్రహంకు పూలమాల వేస్తున్న కర్స్పాండెంట్

డి.హిరేహాళ్ అక్టోబరు 2 ప్రభాతవార్త

జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని బాలమేధావి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కర్స్పాండెంట్ వన్నూరు స్వామి ఘనంగా నివాళులు అర్పించారు. సోమవారం డి.హిరేహాళ్ మండలం కల్యం గ్రామంలో బాలమేధావి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ఆవరణలో నూతనంగా ఆవిష్కరించిన జాతిపిత విగ్రహంకు పూలమాలవేసి నివాళులు అర్పించి పాఠశాల ఉపాధ్యాయబృందం, విద్యార్థులతోకలసి ఘనంగా వేడుకలునిర్వహించారు. మహాత్మా గాంధీ 154వజయంతి వేడుకల సందర్భంగా జాతిపిత స్వాతంత్రం సాధనకు శాంతియుతంగా సాగించిన పోరాటపటిమ తదితర అంశాల గురించి ఆయన ఈసంర్భంగా కొనియాడారు. భారతదేశంలో ఆంగ్లేయులపాలనా విధానంపైన శాంతి, అహింస అనే రెండునినాదాలతో భారతదేశానికి స్వాతంత్రం రావడానికి మన జాతిపిత కీలపాత్ర పోషించారని ఆయన సేవలు మరవలేనివని ఆయన తెలిపారు. పాఠశాల ఆవరణలో మహాత్మా గాంధీ విగ్రహంతో పాటు సర్వేపల్లి రాధాకృష్ణ, ఏపీజే అబ్దుల్ కలాం, స్వామి వివేకానంద, మధర్ థెరిసా విగ్రహాలను ఆ పాఠశాల కర్స్పాండెంటు ఉపాధ్యాయ బృందంతో కలసి నూతన విగ్రహాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కర్స్పాండెంంటు మాట్లాడుతూ ఎంతో మంది మహానుభావుల ఆశయాలను, ఆదర్శాలను రాబోవు తరాల వారికి అందించాల్సిన బాధ్యత గురువులు, తల్లిదండ్రులకు ఉందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కర్స్పాండెంట్

మహాత్మా గాంధీకి నివాళులు అర్పిస్తున్న ఎంపిపి కంభం చంద్రశేకర్‌రెడ్డి

గాంధీజికి నివాళులు అర్పిస్తున్న ఎంపిపి

బ్రహ్మసముద్రం అక్టోబర్ 02 ప్రభాతవార్త,

మండలంలోని పిల్లలపల్లి సచివాలయంలో మహాత్మాగాంధీ జయంతిని పూరష్కరించుకొని చిత్రఫటానికి పూలమాలవేసిన అనంతరం ఎంపిపి మహాత్మాగాంధీ స్వాతంత్రం కోసం చేసిన పోరాటాలను కొనియాడారు అనంతరం ఉపాదిహామి గ్రామసభ నిర్వహించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రఫటానికి పాలాభిశేకం చేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోవిందప్ప, మాజి సర్పంచ్ వెంకటేశులు, డీలర్ హనుమంతరెడ్డి. పంఛాయితీ కార్యదర్శి కవిత, ఏపిఓ అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

జాతిపిత మహాత్మాగాంధీ 154వ జయంతి వేడుకలు

గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త

జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతిని పురస్కరించుకుని జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ సత్యం శాంతి, అహింసలే ఆయుధాలుగా చేసుకుని స్వాతంత్ర్యం సాధజంచడంలో విజయం సాధించారని, గాంధీజీ సేవలను కొనియాడుతూ.. గాంధీజీ ఆశయాలను కొనసాగిస్తాం చాలని తెలియజేశ్శారు. అలాగే మాజీ ప్రధాని లాల్ బహదూర్ శ్శాస్త్రి జయంతి సందర్భంగా దేశానికి చేసిన సేవలను, వారి గొప్పతనాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు తిమ్మప్ప, ఏ బ్లాక్ అధ్యక్షులు జియావుద్దీన్, సీనియర్ నాయకులు మాల ఎర్రిస్వామి, ఫకృద్దీన్, మాజీ జడ్పిటిసి సభ్యులు మహాదేవమ్మ, డిసిసి కార్యదర్శి కొలిమి దాదాపీర్, గఫూర్‌సాబ్, కరెంటు గోవిందు, సెల్ పాయింట్ రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆసుపత్రిలో బ్రెడ్ల పంపిణీ

గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆసుపత్రిలోబ్రెడ్ల పంపిణీ

కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త

గాంధీ జయంతిని పురస్కరించుకుని ఎల్ఐసి ఏజెంట్లు నంవ.ంం (లియాషి) ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రతిలో రోగులకు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గాంధీజీకి ఘన నివాళులు అర్పించారు.

నంద్యాల ఎక్సైజ్ పోలీసులపై క్రిమినల్ కేసులు పెట్టాలి

కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త

పట్టణంలోని తహశీల్దారు కార్యాలయం ముందు సోమవారం గిరిజన సంఘం నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. నాటుసారా తరలిస్తున్నారన్న అనుమానంతో నంద్యాల జిల్లాకు అలేబాద్ తాండాకు చెందిన బాలునాయక్‌ను ఎక్సైజ్ శ్శాఖ పోలీసులు వాహనంతో గుద్దడంతో తీవ్రంగా గాయపడి మృతిచెందారన్నారు. ఇందుకు కారణమైన ఎక్సైజ్ అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టి ఉద్యోగం నుంచి తక్షణం తొలగించి అరెస్టు చేయాలన్నారు.

మాట్లాడుతున్న గిరిజన సంఘం నాయకులు

వైసిపి నేత బాబురెడ్డికి సన్మానం

బాబురెడ్డితో వైసిపి నాయకులు

హిందూపురం, అక్టోబర్ 2 ప్రభాతవార్త

వైసిపి ముఖ్యనేత చల్లాపల్లి బాబు రాజేంద్రప్రసాద్‌రెడ్డిని హిందూపురం రూరల్ మండలం వైసిపి అధ్యక్షులు సి.రాము ఘనంగా సన్మానించారు. ఇటీవల పార్టీ నూతన కమిటీలను అధిష్టానం నియమించిన విషయం తెలిసిందే. పార్టీ ఆవిర్భావం నుండి క్రియాశీలకంగా పనిచేస్తున్న సంతే బిదనూరు రాము సేవలను గుర్తించి పార్టీ ఈ పదవిని కేటాయించింది. తన నియామకానికి కృషి చేసిన బాబురెడ్డి, వేణురెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బసిరెడ్డి, కిరికెర మూర్తి, దేవరాజు, రామాంజి, రాజేష్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

మోకాళ్లపై టిడిపి నాయకుల నిరసన

మోకాళ్లపై నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

హిందూపురం టౌన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టును నిరసిస్తూ హిందూపురం పట్టణంలోని గాంధీ కూడలి వద్ద సోమవారం టిడిపి నాయకులు మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ స్కిల్ డవలప్‌మెంట్ కేసులో నారా చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్ట్ చేశారని, ఈ కేసులో మచ్చలేని చంద్రుడిగా చంద్రబాబు బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రిజగన్‌మోహన్‌రెడ్డి రాజకీయ కక్షతో చంద్రబాబుపై అక్రమ కేసులు మోపారని వారు పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో అంబికాలక్ష్మినారాయణ, డిఇ రమేష్, చంద్రమోహన్‌యాదవ్, జెపికె రాము, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గాంధీజీ కన్న కలలు సాకారం

గాంధీ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దీపికా, నాయకులు

హిందూపురం టౌన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త

జాతిపిత మహాత్మా గాంధీ కన్న కలలు ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నేతృత్వంలో సాకారం అయిందని హిందూపురం నియోజకవర్గం సమన్వయకర్త దీపికావేణు అన్నారు. సోమవారం గాంధీ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని గాంధీ కూడలి వద్ద గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సచివాలయం వ్యవస్థతో పల్లె ముంగిటకే సంక్షేమ పథకాలు, పాలన అన్ని రకాల పౌరసేవలు తీసుకొచ్చి గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి స్థాపించారన్నారు. ప్రభుత్వ సేవలను ప్రజల చెంతకే తీసుకెళ్లేందుకు ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలు, వైఎస్ఆర్ గ్రామీణ వైద్యశాలలు, డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధికి తీసుకొచ్చిన సంస్కరణలు, పథకాలు దేశానికి ఆదర్శమన్నారు. అదేవిధంగా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని బాల్‌బహదూర్‌శాస్త్రి జయంతిని పురస్కరించుకుని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయం నుండి రాజీవ్‌గాంధీ సర్కిల్ వరకు ర్యాలీగా వెళ్లి శుభ్రత పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిల్ కమీషనర్ ప్రమోద్‌కుమార్, మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు

నివాళులు అర్పిస్తున్న దృశ్యం

హిందూపురం, అక్టోబర్ 2 ప్రభాతవార్త

జాతిపిత మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని బాల్‌బహదూర్‌శ్రాస్తి జయంతి సందర్భంగా సోమవారం హిందూపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలాజీ మనోహర్ ఆధ్వర్య లో పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్ముడు చూపిన బాటలో నడుద్దామని స్వాతం త్ర్య సమరయోధుల స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ము ందుకెళ్లాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పిటిసి

శెట్టూరు, అక్టోబర్ 2 ప్రభాతవార్త

గాంధీ జయంతి సందర్భంగా శెట్టూరు మండలం జడ్పిటిసి మంజునాథ్ మహాత్మా గాంధీచిత్రపటానికి పూలమాలలువేసి ఘననివాళులు అర్పించారు. ఈసందర్భంగా జడ్పిటిసికె.మంజునాథ్ మాట్లాడుతూ.. అహింస ఆయుధంగా.. సత్యం ధర్మం సైన్యంగా చెదుచూడకు, వినకు, అని మహాత్మా గాంధీ నినాదాలను ఆదర్శంగా తీసుకుని మా నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహాత్మా గాంధీ మాటలు ఆదర్శంగా, రాష్ట్ర ప్రజలందరి సంక్షేమమే లక్ష్యంగా పాలన చేస్తున్నారన్నారు. గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థద్వారా గాంధీజీకలలుకన్న గ్రామస్వరాజ్యాన్ని నిజం చేస్తున్నారన్నారు. మునుముందుకు కూడా ఆయన చూపిన మార్గంలోనే మా మంత్రులు ఉషాశ్రీచరణ్ అడుగుజాడల్లో మేము కూడా నడుస్తామని తెలియజేశారు. అలాగే గ్రామ సభను నిర్వహించి ప్రజా సమస్యలను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, ఎంపిటిసి, గ్రామస్తులు సచివాలయ సిబ్బంది వాలెంటీర్లు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షిలో సత్యమేవజయతే నిరసన దీక్ష

నిరసన దీక్ష చేపడుతున్న టిడిపి నాయకులు

లేపాక్షి, అక్టోబర్ 2 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ నిరసనగా లేపాక్షిలో సత్యమేవజయతే మౌన నిరసన దీక్షను మండల కన్వీనర్ జయప్ప ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా లేపాక్షి ఎంపిటిసి లలితమ్మ, టిడిపి మహిళా నాయకురాలు రామాంజనమ్మ, అరుణ, రాజమ్మ, మాలక్కలు ఉదయం 10 నుండి సాయంత్రం 5గంటలవరకు మౌనదీక్ష చేపట్టారు. చంద్రబాబు నాయుడు జైలు నుండి విడుదల అయ్యే వరకు నిరసన దీక్షలు చేపడతామని టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిరివరం కృష్ణప్ప, మారుతిప్రసాద్, నాగలింగారెడ్డి, చంద్రశేఖర్‌గౌడ్, చాకలి రవి, ఆవులరెడ్డి, రామచంద్రారెడ్డి, శ్రీరామిరెడ్డి, సడ్లపల్లి అశ్వర్థలతో పాటు మండల వ్యాప్తంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు సత్కారం


పారిశుద్ధ్య కార్మికులను సన్మానిస్తున్న దృశ్యం

లేపాక్షి, అక్టోబర్ 2 ప్రభాతవార్త

మండల కేంద్రమైన లేపాక్షి సచివాలయంలో సర్పంచు ఆదినారాయణ, ఇఒఆర్‌డి శివన్న, పంచాయతీ కార్యదర్శి ప్రకాష్‌లు లేపాక్షి పారిశుద్ధ్య కార్మికులను గాంధీ జయంతి సందర్భంగా సోమవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచు ఆదినారాయణ మాట్లాడుతూ గాంధీ మహాత్ముడు కలలు గన్న భారతదేశాన్ని తయారు చేసేందుకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలన్నారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా గ్రామీణ ప్రాంతాలను శుభ్రపరుస్తున్న కార్మికులను సత్కరించడం హర్షనీయమన్నారు. కార్మికులను సత్కరించిన అనంతరం లేపాక్షి పంచాయతీ కార్మికులు సర్పంచు ఆదినారాయణను ఘనంగా సత్కరించారు.

ఘనంగా గాంధీజయంతి వేడుకలు

మహాత్మాగాంధీ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

లేపాక్షి, అక్టోబర్ 2 ప్రభాతవార్త

మండలంలోని చోళసముద్రం గ్రామ సచివాలయంలో వైసిపి మండల కన్వీనర్ నారాయణస్వామి ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయంలో మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మండల కన్వీనర్ నారాయణస్వామి మాట్లాడుతూ మహాత్మాగాంధీ అహింసా మార్గంలో స్వాతంత్ర్య సముపార్జన చేసిన మహావ్యక్తి అన్నారు. అట్టి మహనీయుని జయంతిని జరుపుకోవడం మన అదృష్టమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చోళసముద్రం సర్పంచు నందిని, కార్యదర్శి నాగేంద్ర, ఉపసర్పంచు చంద్రప్రసాద్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ కేసులతో ఉద్యమాన్ని అణచివేయలేరు

-భూమంటే బడాబాబుల జాగీరు కాదు..భూమంటే కష్టజీవుల హక్కు

-వ్యకాసం రాష్ట్ర నాయకురాలు కామ్రేడ్ రాణి

మాట్లాడుతున్న వ్యకాసం రాష్ట్ర నాయకురాలు కామ్రేడ్ రాణి

చిలమత్తూరు, అక్టోబర్ 2 ప్రభాతవార్త

భూమంతా బడాబాబుల జాగీరు కాదు..పేదల ప్రజలు, కష్టజీవుల హక్కు కు, రియల్టర్లకు, బడాబాబులకు, పెట్టిబడిదారులకు దారదత్తం చేసేందుకు ప్రభుత్వ స్థలాలను అప్పగించడం కోసం తహతహలాడడం భూ స్వాధీన పోరాటం చేస్తున్న నాయకులపై అక్రమ కేసులు బనాయించడం దారుణమని, పెట్టుబడిదారులపై అంత ప్రేమ వుంటే పట్టాభూములను కొనుక్కోమనండి, లేదా మీ సొంత భూములు వుంటే అప్పగించాలే గానీ అలా కాకుండా ప్రభుత్వ ఆస్తులుగా పేదల హక్కుగా వున్న అసైండ్ భూములను, పొరంబోకు భూములను అప్పగిస్తుంటే ఊరుకునేదిలేదని వ్యకాసం రాష్ట్ర నాయకురాలు రాణి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత పది రోజులుగా గుడిసెలు వేసుకుని పోరాడుతున్నా స్థానిక రెవెన్యూ అధికారి నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమన్నారు. ఇంటి నిర్మాణం కోసం సెంటున్నర భూమి ఇవ్వమని పేదోడు అడుగుతుంటే మాత్రం అక్రమంగా కేసులు పెడుతున్నారన్నారు. మీరు ఎవరి కోసం పనిచేస్తున్నారో ఈరోజు ప్రజలకుసమాధానం ఇవ్వాలన్నారు. ఈ విషయంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యకాసం జిల్లా అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్, కార్యదర్శి పెద్దన్న, జిల్లా కమిటీ సభ్యులు గంగాధర్, వెంకటరమణ, నారాయణ, ఇంటి స్థలాల సాధన కమిటీ సభ్యులు సదాశివారెడ్డి, చందు, చంద్ర, చరణ్, ఆనంద్, రమేష్, రహంతుల్లా, శివ, మణిస్వామి, రియాజ్, ఆటో ఖలీం, పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా సత్యమేవ జయతే..

నిరసన తెలియజేస్తున్న టీడీపీ నాయకులు

కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త

నియోజకవర్గంలో బళ్లారి రోడ్డు బైపాస్‌లో చంద్రబాబునాయడు అక్రమ అరెస్టుపై సత్యమేవ జయతే పేరుతో తలపెట్టిన నిరాహార దీక్ష గాంధీ విగ్రహంతో కళ్యాణదుర్గం టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ శాసనసభ్యులు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం హనుమంతరాయ చౌదరి, మల్లికార్జున, రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అక్రమ అరెస్టని ఆంధ్రులకు తెలుసు

-ఉద్దేశ్యపూర్వకంగానే కేసు నమోదు -కడిగిన ముత్యం చంద్రబాబు

-సత్యమేవజయతే దీక్షలో పాల్గొన్న టిడిపి నాయకులు, కార్యకర్తలు

సత్యమేవజయతే దీక్షలో పాల్గొన్న టిడిపి నాయకులు, కార్యకర్తలు

చిలమత్తూరు, అక్టోబర్ 2 ప్రభాతవార్త

భారతదేశ వ్యాప్తంగా వున్న తెలుగు ప్రజలకు, సమాజహితవులకు మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు అరెస్ట్ అన్యాయమని, అక్రమమని తెలుసని చిలమత్తూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా వారు చిలమత్తూరులోని మెయిన్‌రోడ్డులో మాజీ సర్పంచు అశ్వర్థప్ప బిల్డింగ్ ఎదురుగా సోమవారం సత్యమేవజయతే దీక్షను నిర్వహించారు. ముందుగా టిడిపి శ్రేణులు గాంధీ జయంతిని పురస్కరించుకుని గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు, కార్యకర్తలు నల్ల టవాళ్లను ధరించి నిరసన తెలుపుతూ ఆయాం విత్ సిబిఎన్ అని పోస్టర్లు చూపుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ తమ అధినేత కడిగిన ముత్యమని, అవినీతి మరక లేని నాయకుడిగా ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన చంద్రబాబుపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా అవి న్యాయస్థానాల్లో వీగిపోకతప్పదన్నారు. ప్రభుత్వం ఏక పక్ష అక్కసు దోరణితో ముందుకెళుతోందని, ప్రజలందరూ జరుగుతున్న పరిణామాలను వీక్షిస్తున్నారని, ప్రజలే అధికార పార్టీకి రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నందీశప్ప, రాము, అంజినప్ప, బాలాజీ, మల్లి, మూర్తి, విశ్వనాథ్‌రెడ్డి, రామాంజి, నవీన్, టిఎన్ఎస్ఎఫ్ నరేంద్ర, శివప్ప, ప్రవీణ్, నారాయణస్వామి, శ్రీనివాసరెడ్డి, నాగరాజు, కోడూరు సూరి, ఆటో రామాంజి, శ్రీదేవి, చంద్రారెడ్డి, ఈశ్వర్, గంగప్ప, భాస్కర్, సజ్జప్ప, జబి, రఫిక్, ఆటో ఖలిం, మగ్గం ఆదినారాయణ, గాజుల కిష్టప్ప, భాస్కర్, పరిటాల అభిమాన సంఘం నాయకులు వెంకటేష్‌తో పాటు ఐటిడిపి, సిబిఎన్ ఆర్మీ సభ్యులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మాగాంధీ జయంతి వేడుకలు

చిలమత్తూరు, అక్టోబర్ 2 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా సోమవార ం మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాల్లో, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో కరస్పాండెంట్ల ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి గాంధీజీ సేవలను కొనియాడారు.

ఘనంగా టీచర్ ప్రభుదాస్ వర్ధంతి

కంబదూరు,అక్టోబర్ 2,ప్రభాతవార్త: మండల కేంద్రంలోని బెరాక ప్రార్థన మందిరంలో క్రీ,శే టీచర్ ప్రభుదాస్(కిష్టప్ప) రెండవ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పలువురు మాట్లాడుతూ కిష్టప్ప ఉపాధ్యాయ వృత్తిలో ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ చార్లెస్ నాయక్, కుటుంబ సభ్యులు వన్నూరప్ప, శాంతి రామస్వామి, ఆనంద్ రాజు, శారోన్ ప్రతాప్, మమత, సంతోష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మిదేవమ్మ హయాంలోనే అంగన్వాడీ కేంద్రాల రూపకల్పన

లక్ష్మిదేవమ్మ విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం

కంబదూరు,అక్టోబర్ 2,ప్రభాతవార్త: మాజీ మంత్రి సిడబ్ల్యూసి మెంబర్ దివంగత ఎం.లక్ష్మిదేవమ్మ హయాంలోనే మహిళ శిశు స్త్రీ శిశు సంక్షేమ శాఖ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అంగన్వాడి టీచర్లు పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రాలు స్థాపించిన దినోత్సవాన్ని పురష్కరించుకొని సోమవారం కంబదూరులోని లక్ష్మిదేవమ్మ విగ్రహానికి అంగన్వాడి టీచర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. 1975లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే రెండవ అంగన్వాడి కేంద్రానికి కంబదూరులో పునాదులు వేయడం ఎంతో గర్వకారణం అని అమె సేవలను కొనియాడారు. ఎంతో మంది నిరుపేద మహిళల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయురాలు లక్ష్మిదేవమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు నిర్మలమ్మ, సంపత్తమ్మ, మరియమ్మ, చిట్టేమ్మ, సువర్ణ, మల్లిక, స్థానికులు మల్లికార్జున, మార్కు క్రిస్తూదాసు, రఘు తదితరులు పాల్గొన్నారు.

కంబదూరులో జర్నలిస్ట్‌ల నిరసన

నిరసన తెలుపుతున్న దృశ్యం

కంబదూరు,అక్టోబర్ 2,ప్రభాతవార్త: గాంధీ జయంతిని పురష్కరించుకుని సేవ్ జర్నలిజం డే సందర్భంగా దేశంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులను నిరసిస్తు ఏపిడబ్ల్యూజే ఆధ్వర్యంలో సోమవారం కంబదూరు మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో జర్నలిస్టులు నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలు పత్రిక విలేకర్లు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షపై ఇంటింటా సర్వే

చికిత్స చేస్తున్న దృశ్యం

కంబదూరు,అక్టోబర్ 2,ప్రభాతవార్త: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల ఆరోగ్య సమస్యలను తెలుసుకునేందుకు ప్రవేశపేట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా సోమవారం కంబదూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది మండల కేంద్రంలోని సచివాలయం 2 పరిధిలో ఇంటింటికి తిరిగి ప్రజల ఆరోగ్య సమస్యలను తెలుసుకుంటూ చికిత్స అందించి సర్వే చేపట్టారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన శిభిరం తేదిల్లో సంబంధిత వ్యాదులకు మందులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ మంజుల, ఏఎన్ఎం సునీత, ఆశా వర్కర్లు మల్లమ్మ, లక్ష్మిదేవిలు పాల్గొన్నారు.

రైలుకిందపడి యువకుడు ఆత్మహత్య

గుత్తి, అక్టోబర్ 2 ప్రభాతవార్త : పట్టణ శివారులోని తురకపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో సోమవారం పట్టణంలోని కరణంవీధికి చెందిన కిరణ్ (25) అనే యువకుడు రైలుకిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇందుకు గల కారణాలు తెలియరాలేదు. సంఘటనా స్థలాన్ని రైల్వే జిఆర్‌పి అధికారులు పరిశీలించారు. సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

మృతదేహాన్ని అధికారులు పరిశీలిస్తున్న దృశ్యం

జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపు కార్యక్రమం

హెల్త్ క్యాంపు ప్రాంతాన్ని పర్యవేక్షిస్తున్న అధికారులు

అనంతపురం, అక్టోబర్ 2 ప్రభాతవార్త

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదల ఆరోగ్యానికి రక్షగా నిలుస్తుందని, క్యాంపు మొదలగు 20 రోజుల ముందు నుంచే ఏఎన్ఎంలు, వాలెంటీర్లు ఇంటింటిని సందర్శించి వైద్యపరీక్షలు నిర్వహించి క్యాంపు గురించి అవగాహన కల్పించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు వైద్యం సంపూర్ణంగా అందాలనే ఉన్నత లక్ష్యంతో జగనన్న సురక్ష అమలు చేస్తుందని, నగరంలోని ఇందిరా నగర్ వైఎస్ఆర్ పట్టణ ఆరోగ్య కేంద్రానికి దగ్గరలో గల ఎన్టిఆర్ నగరపాలక ప్రాథమిక పాఠశాలలో క్యాంపు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామన్నారు. అక్కడి ఏర్పాట్లను నగరపాలక అదనపు కమిషనర్ రమణారెడ్డి, ప్రజారోగ్య అధికారి గంగాధర్, ఇంజీనిర్లతో కలిసి పర్యవేక్షించారు. క్యాంపుకు కావాల్సిన ఏర్పాట్లపై ఎటువంటి జాప్యం ఉండరాదని ఈ సందర్భంగా అధికారాలకు కమిషనర్ భాగ్యలక్ష్మి హెచ్చరించారు. నగరంలో ఇందిరానగర్, వైఎస ఆర్ పట్టణ ఆరోగ్య కేంద్రానికి అనుసంధానించబడిన సచివాలయాలు ప్రాంతాలైన ఇందిరాగనర్, జనశక్తి నగర్, గౌరవ్ గార్డెన్, రజాక్ నగర్, ఆర్.కె.నగర్, మాతంగి నగర్, జానకీ రామ్‌నగర్, గంగానగర్, పెద్ద ముత్యాలమ్మ కాలనీ, ద్వారకా నగర్, హెచ్ఎల్‌సి కాలనీ, ఆరుణోదయ కాలనీ ప్రాంతాల వారికి హెల్త్ క్యాంపు ఏర్పాటు చేశారు.

ఘనంగా లియాఫి 59వ ఆవిర్భావ దినోత్సవం

మాట్లాడుతున్న లియాఫి నాయకులు

అనంతపురం, అక్టోబర్ 2 ప్రభాతవార్త బ్యూరో

భారతీయ జీవిత భీమా ఏజెంట్ల సమాఖ్య (లియాఫి) 59వ ఆవిర్భావ దినోత్సవం సోమవారం అనంతపురంలోని ఎల్ఐసి బ్రాంచ్-1లో ఘనంగా జరుపుకోవడం జరిగింది. లియాఫి నాయకుడు వేణుగోపాల్ అధ్యక్షతన జరిగినటువంటి కార్యక్రమంలో ముందుగా సీనియర్ ఏజెంట్ సుబ్బారావు చేతుల మీదుగా లియాఫీ పతాకావిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ మధుబాబు ఏజెంట్లను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఏజెంట్ల యొక్క సమస్యలే కాకుండా పాలసీదారులకు మెరుగైనసేవలు అందించడం కోసం ఎల్ఐసి సంస్థకు పునాదులుగా ఉన్నటువంటి వారు ఎల్ఐసి ఏజెంట్లు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ గౌరవాధ్యక్షులు తిరుపతయ్య మాట్లాడుతూ.. గత నెలలో ఎల్ఐసి ఏజెంట్ల యొక్క గ్రాజిటీని 3 లక్షల నుంచి 5 లక్షల వరకు టర్మ్ ఇన్సురెన్స్‌ను 25 వేల నుంచి 1.5 లక్షలకు పెంచడంలోనూ లియాఫి కేంద్ర ప్రభుత్వంతో పోరాడి తెచ్చుకున్నదని, ఎల్ఐసి ఏజెంట్ల యొక్క కమిషన్‌ను పెంచాలని పాలసీదారులపై పెనుభారంగా మారినటువంటి జిఎస్‌టి తగ్గించాలని, పాలసీదారులకు బోనస్‌ను పెంచాలని తదితర డిమాండ్లను చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్లు పణికుమార్, నందీశ్వర్లు, లియాఫి డివిజనల్ కార్యదర్శి కె.వెంకటేశులు, కోశాధికారి మల్లికార్జునయ్య, బాలం భాస్కర్, మల్లికార్జునరెడ్డి, వెంకట్‌నాయుడు, శేషాద్రి, అనంతనేని రమేష్, శ్రీనివాసులు, బాలకృష్ణ, రామకృష్ణ, యాసియాబాబు తదితర ఏజెంట్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మహాత్మునికి ఘన నివాళి

గాంధీజీ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అనంతపురం కల్టరేట్, అక్టోబర్ 2 ప్రభాతవార్త

నగరంలోని రైతు బజార్ వద్ద వున్న జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ కార్యాలయంలో సోమవారం జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా పౌరసంబంధాల శాఖ అధికారి గురుస్వామిశెట్టి, కార్యాలయం సిబ్బంది మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

సత్యమేవ జయతే దీక్షకు రమాదేవి సంఘీభావం

అనంతపురం కల్చరల్, అక్టోబర్ 2 ప్రభాతవార్త

టీడీపీ నేతల దీక్షకు మద్దతు తెలుపుతున్న రమాదేవి

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి చేపట్టిన దీక్షకు అనంతపురంపార్లమెంట్ అంగన్‌వాడీ అధ్యక్షురాలు వడ్డే దలవాయి రమాదేవి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మచ్చలేని మహారాజు నారా చంద్రబాబునాయుడును అరెస్టు చేసి రానున్న ఎన్నికల్లో అధికారాన్ని కైవసం చేసుకోవాలన్న వైసీపీ కుటిల రాజకీయ ఎత్తుగడలను తెలుగుదేశం కార్యకర్తలు ధీటుగా తిప్పి కొడుతున్నారన్నారు. చంద్రబాబు కుటుంబ సభ్యులకు మా మద్దతు ఎప్పుడు ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దళవాయి వెంకటనారాయణ, నాయకులు దేవళ్ల మురళీ, నెట్‌కాన్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రిలకు ఘన నివాళి

గాంధీ, లాల్ బహదూర్‌శాస్త్రి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

రాప్తాడు, అక్టోబర్ 2 ప్రభాతవార్త

జాతిపిత మహాత్మాగాంధ్ధ కలలుగన్న గ్రామ స్వరాజ్యం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాకారమైందని ఎంపిపి తెలిపారు. సోమవారం జాతిపిత గాంధీజీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఎంపిపి, ఎంపిడిఓ, నివాళి అర్పించారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసినివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ.. శాంతి, అహింసను ఆయుధాలుగా చేసుకుని బ్రిటీష్‌వారి నుంచి దేశానికి విముక్తి కల్పించారని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మందికి గాంధీజీ ఆదర్శప్రాయులయ్యారన్నారు. ఆయన చూపిన మార్గం ఎప్పటికీ అనుసరణీయమేననితెలిపారు. మహాత్మా గాంధీ బాటలోనే నడుస్తూ రాష్ట్రంలో అనేక మార్పులను తీసుకొచ్చారని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు.

సమస్యల పరిష్కారానికి శాంతియుతమే మార్గం

- గుంతకల్లు ఆర్డీఓ రవీంద్ర

మహాత్మాగాంధీకి నివాళులు అర్పిస్తున్న ఆర్డీఓ రవీంద్ర.

పామిడి, అక్టోబర్ 02 ప్రభాతవార్త

ఎలాంటి సమస్యలకైనా శాంతియుతమే మార్గమని ఉద్భోదించిన మహోన్నతుడు జాతిపిత మహాత్మాగాంధీ అని గుంతకల్లు ఆర్డీఓ రవీంద్ర కొనియాడారు. స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన జాతిపిత మహాత్మాగాంధీ జయంతోత్సవాలను పురష్కరించుకుని తహశీల్దార్ సునీతాబాయి, డిటి లక్ష్మినారాయణరెడ్డి, ఆర్ఐ క్రాంతికుమార్‌త కలిసి గుంతకల్లు ఆర్డీఓ రవీంద్ర ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతియుతంగానే సమస్యలను పరిష్కరించుకోవాలని ఎవరుకూడా ఎలాంటి రాగద్వేషాలకు పోకుండా, చెడు మార్గాన పయనించకుండా సామరస్యంగా ఉండాలంటూ ప్రభోదించిన మహాత్మాగాంధీ బ్రిటీష్ పాలనలో శాంతిమార్గం ద్వార దీక్షను చేపట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేయటం జరిగిందన్నారు.

ఇదిలావుండగా వివిధ కార్యాలయాల్లో మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించగా ఆర్యవైశ్యసంఘం ఆద్వర్యంలో శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయం నుండి మహాత్మాగాంధీ చిత్రపటంతో ర్యాలీని నిర్వహించిన ఆర్యవైశ్యులు గ్రామపంచాయతీ, బిసిసి రోడ్డులోని ఆయన విగ్రహాలకు పూలమాలలతో నివాళులు అర్పించి సత్యాగ్రహమే పోరాట శక్తిగా నిరూపించిన జాతిపిత మహాత్మాగాంధీ మహోన్నతుడని తెలియజేశారు.

బిసి హాస్టల్‌లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

మొక్కలునాటి నీరు పోస్తున్న విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త

నగరంలోని బిసి గర్ల్స్ ప్రీమెట్రిక్ హాస్టల్‌లో సోమవారం మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. సత్యమేవ జయతే, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ అనుసరించి మహాత్ముని ఆశయాలను కొనసాగించాలని, విద్యార్థి దశ నుంచే మంచి లక్షణాలు అలవర్చుకోవాలని, మహాత్ముని నిరాడంబర జీవితం అందరికీ ఆదర్శమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు చిత్రలేఖనం, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మహత్మా.. ఉద్యోగులకు పెన్షన్ ఇప్పించవా..?

-రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్‌భాస్కర్

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త



గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా సోమవారం అనంతపురంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయీస్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్‌భాస్కర్‌ని నివాళులు అర్పించి ఉద్యోగులకు పాత పెన్షన్ పునరుద్ధరణ కోసం గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ చూపిన అహింస మార్గంలో పాత పెన్షన్ కోసం పోరాటం చేస్తుంటే ప్రభుత్వం బలవంతంగా గ్యారెంటీడ్ పెన్షన్‌కు సిద్ధం కావడం మోసపూరిత చర్య అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉద్యోగులందరికీ పాత పెన్షన్ అమలుకు ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మంత్రి అంబటి ఎమ్మెల్యే విష్ణు అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తున్నాం

అనంతపురం అర్బన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త

పత్తి చంద్రశేఖర్

జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్‌పై మంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ పట్ల అంబటి రాంబాబు పదేపదే అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, ఆయనకు జనసైనికులు తగిన గుణ పాఠం చెబుతారని హెచ్చరించారు. మల్లాది విష్ణు జనసేన ఓటు శాతం నాలుగైదు అని చెబుతున్నారని, పవన్ కళ్యాణ్ సారథ్యంలో జనసేన ప్రస్తుత ఓటింగ్ శాతాన్ని పెద్ద సంఖ్యలో పెంచుకుందని గ్రహించలేకపోవడం ఆయన రాజకీయ అవివేకానికి నిదర్శనమన్నారు. మరొక్కసారి అంబటి, విష్ణుస్థాయికి మించి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పట్ల వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని పత్తి చంద్రశేఖర్ హెచ్చరించారు.

ఎస్‌విఐటిలో ఘనంగా గాంధీ జయంతి

గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

రాప్తాడు, అక్టోబర్ 2 ప్రభాతవార్త

శ్రీ వెంకటేశ్వర ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ విబిఆర్, వైస్ చైర్మన్ వెన్నపూస రవీంద్రరెడ్డి, చైర్మన్ బివి.కృష్ణారెడ్డి తెలిపారు. కళాశాల సిఈఓ ఆనంద్‌కుమార్, ప్రిన్సిపాల్ డా.టి.సూర్యశేఖర్‌రెడ్డిలు మాట్లాడుతూ.. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా శ్రమదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎం.శ్రీనివాసులు నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎఫ్ఏ2 ప్రశ్న పత్రాలు బోర్డు మీద రాసి పరీక్ష పెట్టమనడం బాధాకరం

- నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్ నేతల డిమాండ్

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త

రెండవ ఫార్మెట్ పరీక్షలను రోడ్డు మీద రాసి పరీక్ష పెట్టవలసిందిగా పరీక్షా పత్రం 10 నిమిషాల ముందు వాట్సాప్‌లో పంపిస్తారు.. అలనేలా చేయడం మాస్ క ఆపింగ్‌కు అవకాశం ఇవ్వటమేనని గంటలో ప్రశ్నపత్రాన్ని బోర్డు మీద రాసి దాని జవాబులను విద్యార్థులురాయడం కష్ట సాధ్యమైన పని అని ప్రశ్నాపత్రాలను డిసిఇబిల ద్వారా ముద్రించి ఇవ్వాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు కరణం హరికృష్ణ, మాగంటి శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

అధికారులు.. ప్రజాప్రతినిధులకు ఎందుకంత వివక్ష..?

- జాతిపితను స్మరిస్తూ లాల్‌బహదూర్‌శాస్త్రిని విస్మరించిన వైనం



పామిడి, అక్టోబర్ 02 ప్రభాతవార్త

అక్టోబర్ 2 అనగానే జాతిపిత మహాత్మాగాంధీ జయంతోత్సవం అని జేజేలు పలుకుతూ ఆయన చేసిన సేవలను కొనియాడుతున్న అధికారులు.. ప్రజాప్రతినిధులకు భారత మాజీ ప్రధానమంత్రి లాల్‌బహదూర్‌శాస్త్రి ఎందుకు గుర్తుండరో.. ఆయన దేశానికి అందించిన సేవలను మరిచిపోయి ఎందుకంత వివక్ష చూపుతున్నారో అంతుపట్టని విధంగా తయారైందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. భారత దేశానికి ప్రధానమంత్రిగా దేశానికి అనేక సేవలందించిన భరతమాత ముద్దుబిడ్డ లాల్‌బహదూర్‌శాస్త్రి జయంతోత్సవం కూడా జాతిపిత మహాత్మాగాంధీ జయంతోత్సవం రోజునే. ప్రధానమంత్రిగా పనిచేసినప్పటికీ ఆయన సొంత ఇళ్ళు కూడా లేని నిజాయితీపరుడుగా గుర్తింపును పొందిన లాల్‌బహదూర్‌శాస్త్రి రైల్వే మంత్రిగా ఉన్నటువంటి సమయంలో ఎక్కడో జరిగిన రైలు ప్రమాద ధుర్ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి పదవినే త్యజించిన మహోన్నతుడని తెలిపారు. జై జవాన్.. జైకిసాన్ అనే నినాదంతో ప్రణాళికను రూపొందించి రేషన్ కొరకు క్యూలో నిలచుని అందరూ సమానమేనని తెలియజేశాడన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ప్రాణాలను సైతం కోల్పోయిన ఎందరో మహానుభావులు, జాతిపిత మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్‌శాస్త్రి స్మరించుకుంటే రాబోవు తరాలకు వారి చరిత్ర కొద్దివరకైనా తెలుస్తుందని లేకుంటే ఇక్కడితోనే కనుమరుగయ్యే ప్రమాదముందని తెలియజేస్తున్నారు. పాలకులు.. అధికారులు.. ప్రజాప్రతినిధులు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ప్రాణాలను అర్పించిన మహానుభావులు.. దేశానికి సేవలందించిన మహోన్నతుల ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని అలాంటప్పుడే వారికి నిజమైన నివాళి లభిస్తుందని పలువురు వాఖ్యానిస్తుండటం గమనార్హం.

ఘనంగా ఐసిడిఎస్ ఆవిర్భావ దినోత్సవం

జాతిపిత చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

పామిడి, అక్టోబర్ 02 ప్రభాతవార్త

పట్టణంలోని ధుర్వమ్మవీది అంగన్‌వాడి కేంద్రంలో సోమవారం ఐసిడిఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అంగన్‌వాడి కార్యకర్తలు మాట్లాడుతూ 1975 అక్టోబర్ 2న కంబదూరులో ఐసిడిఎస్ ఆవిర్భవించందని తెలియజేస్తూ ఇదేరోజు జాతిపిత మహాత్మగాంధీ జయంతి అవ్వటం శుభపరిణామం అన్నారు. ఐసిడిఎస్ అంటే ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవెలెప్‌మెంట్ స్కీం అని తెలియజేశారు. మాతా శిశు మరణాల రేటును తగ్గించటం, పూర్వ ప్రాథమిక విద్యను మెరుగుపరచటం, తల్లిబిడ్డలను సంరక్షించటం, పిల్లలు వారి తల్లుల్లో రక్తహీనతను నివారించటం, 3-6 ఏళ్ళలోపు పిల్లలకు సరైన రీతిలో విద్యను బోధించటం పథకం ముఖ్య ఉద్దేశ్యమని వివరించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడి కార్యకర్తలు జే.ఎల్.నారాయణమ్మ, శోభారాణి, యశోద, జ్యోతి, ఎం.నారాయణమ్మ, హెల్పర్లు, పిల్లలు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే దీక్ష కు సంఘీభావం

సమావేశంలో మాట్లడుతున్న టిడిపి ఇన్‌చార్జి బండారు శ్రావణీశ్రీ

బుక్కరాయసముద్రం అక్టోబర్ 2 ప్రభాతవార్త

తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు పై జగన్ సర్కార్ తప్పుడు కేసులు అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా నారా భువనేశ్వరి చేపడుతున్న సత్యమేవ జయతే దీక్ష కు సంఘీభావంగా సోమవారం శింగనమల నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి బండారు శ్రావణిశ్రీ నాయకత్వంలో బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలో జనసేన సిపిఐ పార్టీల ఆద్వర్యంలో సత్యమేవ జయతే కార్యక్రమానికి శింగనమల నియోజకవర్గంనుండి పెద్దఎత్తున టిడిపి నాయకులు కార్యకర్తలు,జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో శింగనమల నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి బండారు శ్రావణిశ్రీ తోపాటు టిడిపి నాయకులు హనుమంతురెడ్డి,దందువారిపల్లి ఆది, జొన్న రామయ్య, ఓబుళపతి, రవీంద్ర,రాము,నీలాంపల్లి రమేష్, మల్లికార్జునరెడ్డి, రామ క్రిష్ణారెడ్డి, గోవిందురెడ్డి,శాలినిదొర,అమృత,రాఘవరెడ్డి,ఈశ్వరరెడ్డి,గుత్త ఆదినారాయణ, వసంతకుమార్,మల్లికార్జున, తోపాటు జనసేనా నాయకులు సాకే మురళికృష్ణ,చంద్ర,సిపిఐ నాయకులు మండల కార్యదర్శి మర్రిస్వామి,బండి రామక్రిష్ణ, సిపిఐ, జనసేన, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రపంచానికి అహింసను మార్గ దర్శకంగా చేసిన మహాత్మా గాంధీ

- గుమ్మేపల్లి గ్రామ సర్పంచు డేగల లలితమ్మ

మహాత్మా గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న డేగల లలితమ్మ

శింగనమల, అక్టోబర్ 2 ప్రభాతవార్త

ప్రపంచానికి అహింసను మార్గదర్శనం చేసిన మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీ అని గుమ్మేపల్లి సర ంపచు డేగల లలితమ్మ పేర్కొన్నారు. సోమవారం మహాత్మా గాంధీ 154వ జయంతి సందర్భంగా మండల పరిధిలోని గుమ్మేపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచు డేగల లలితమ్మ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతపురం టీడీపీ పార్లమెంట్ అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ అహింస మార్గంలో నడవాలని గ్రామ స్వరాజ్యాలను తీసుకొచ్చిన రోజు భారతదేశ స్వాతంత్ర్యానికి ఒక పరిపూర్ణత వస్తుందని నమ్మిన వ్యక్తి మహాత్మా గాంధీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ అధికారి నాగరాజు, అంగన్‌వాడీ సిబ్బంది జయప్రద, నాగలక్ష్మి, రమాదేవి, లక్ష్మిదేవి, గ్రామస్తులు ఓబులపతి, వడ్డే రామాంజినేయులు, డేగల హరి, శ్రీనివాస్, కురువ నల్లప్ప, వెంకటేష్, పెద్ద ఓబయ్య, డేగల దినీష్, నాగేంద్ర, వడ్డే రామాంజి, ఈశ్వరయ్య, పెద్ద పుల్లయ్య, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో రుద్రాభిషేక పూజ

అనంతపురం, అక్టోబర్ 2 ప్రభాతవార్త బ్యూరో

పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

గాంధీ జయంతి సందర్భంగా జైల్లో చంద్ర బాబునాయుడు, రాజమండ్రిలో నారా భువనే శ్వరి, ఢిల్లీలో నారా లోకేష్, అనంతపురం నియోజకవర్గంలో ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి నిరసన దీక్షలు చేస్తున్నారు. అక్రమ అరెస్టు నుంచి కడిగిన ముత్యంలా బయటికి రావాలని చంద్రబాబునాయుడు, భువనేశ్వరి, ప్రభాకర్ చౌదరిల ఆరోగ్యాలు బాగుండాలని 6వ రోడ్డు శివాలయంలో రుద్రాభిషేకం పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్న నగర తెలుగు మహిళా అధ్యక్షురాలు 42వ డివిజన్ మాజీ కార్పోరేటర్ పి.విజయశ్రీరెడ్డి, యూనిట్ ఇన్‌చార్జ్ శ్రీనివాస్ రెడ్డి, 42వ డివిజన్ అధ్యక్షులు బోయరాము, బూత్ కన్వీనర్ శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపనే సిఎం జగన్ లక్ష్యం

- కట్టకిందపల్లి సర్పంచ్ బోనగిరి శోభ వరప్రసాద్‌రెడ్డి

అనంతపురం రూరల్, అక్టోబర్02 ప్రభాతవార్త

కార్మికులను సన్మానిస్తున్న సర్పంచ్ బోనగిరి శోభ వరప్రసాద్‌రెడ్డి, అధికారులు.

గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపనే సిఎం జగన్ లక్ష్యమని కట్టకిందపల్లి సర్పంచ్ బోనగిరి శోభ వరప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు.సోమవారం అనంత రూరల్ మండలం కట్టకిందపల్లి గ్రామ సచివాలయంలో మహాత్మా గాంధీ 154వ జయంతి వేడుకలను ఆ గ్రామ సర్పంచ్ బోనగిరి శోభ వరప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యదర్శి సర్దార్ వలి సచివాలయ సిబ్బంది,వలంటర్లీలతో కలసి గ్రామ సభ నిర్వహించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. వారు మాట్లాడుతూ మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం స్థాపన కోసం సిఎం వైఎస్ జగన్ సచివాలయ వ్యవస్థను తీసుకురావడం జరిగిందన్నారు. గతంలో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే వరాని కాని ఇప్పుడు సచివాలయ వ్యవస్థ ఏర్పాటుతో ప్రజల వద్దకే పరిపాలనా తీసుకురావడంతో సంక్షేమ పదకాలన్ని ఇంటీ ముంగింటకే చేరుతున్నయన్నారు.సచివాలయ ద్వారా దాదాపుగా 450 సేవలను ప్రజల ఇంటీ వద్దకు తీసుకవచ్చి సిఎం వైఎస్.జగన్ గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యంను సాకారం చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,సచివాలయ సిబ్బంది,వలంటర్లీ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బాపూజీ అడుగుజాడల్లో నడుద్దాం

-జనసేన నాయకులు కొండిశెట్టి ప్రవీణ్

నార్పల రూరల్, అక్టోబర్ 2 ప్రభాతవార్త

గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

నేటి తరానికి ఆదర్శప్రాయుడు బాపూజీ అని ప్రతి ఒక్కరు ఆయన అడుగు జాడల్లో నడవాలని జనసేన పార్టీ నాయకులు కొండి శెట్టి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. సోమవారం జనసేన పార్టీ నాయకులు మహాత్మాగాంధీ 154వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా వారు పాతబస్టాండ్ వద్ద వున్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొండిశెట్టి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సాధనలో మహాత్ముని పాత్ర కీలకమన్నారు. సత్యం, అహింసా మార్గాలతోనే దేశ స్వాతంత్ర్యం సిద్ధిస్తుందని గ్రహించి యావత్ దేశ ప్రజలను ఏకతాటిపైకి తెచ్చి నడిపించి భరత భూమికి తెల్లదొరల నుండి విముక్తి కలిగించిన మహనీయుడు బాపూజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సాముల శ్రీనివాసులురాయల్, రహమతుల్లా, చింతా రామకృష్ణ, యశ్వంత్, అశోక్, గిరీష్, చిన్నా, అమీర్‌ఖాన్, బాబా నజీర్, భాను, ప్రమోద్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శిశు సంక్షేమశాఖ 48వ వార్షికోత్సవం

నార్పల రూరల్, అక్టోబర్ 2 ప్రభాతవార్త

వార్షికోత్సవంలో పాల్గొన్న ఐసిడిఎస

గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం జగన్‌తో సాధ్యం

- పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెల కట్టలేనివి - అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి - గాంధీజీ, లాల్‌బహదూర్‌శాస్త్రీలకు ఘన నివాళి

నివాలులు అర్పిస్తున్న అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి,కార్మికులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే తదితరులు

అనంతపురం, అక్టోబర్ 2 ప్రభాతవార్త

జాతిపిత మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాకారమైందని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. సోమవారం జాతిపిత గాంధీజీ, మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయన నివాళి అర్పించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహాత్మ గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా కమిషనర్ భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి, పలువురు కార్పోరేటర్లతో కలిసి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. అనంతరం వైసీపీ జిల్లా కార్యాలయంలో వారి చిత్రపటాలకు, నగరంలోని టవర్‌క్లాక్, పాతూరులో ఉన్న గాంధీజీ విగ్రహాలకు వైసీపీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే అనంత పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. శాంతి, అహింసను ఆయుధాలుగా చేసుకుని బ్రిటీష్‌వారి నుంచి దేశానికి విముక్తి కల్పించారని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మందికి గాంధీజీ ఆదర్శప్రాయులయ్యారన్నారు. ఆయన చూపిన మార్గం ఎప్పటికీ అనుసరణీయమేనని తెలిపారు.

అరాచక ప్రభుత్వాన్ని ఇంటికి పంపేద్దాం

- టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్

రిలే నిరాహార దీక్షలో కందికుంట దంపతులు , డప్పు వాయిస్తూ నిరసన తెలియజేస్తున్న కందికుంట

కదిరి, అక్టోబర్ 2 ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రజా సంక్షేమాన్ని అభివృద్ధిని విస్మరించిన అరాచక ప్రభుత్వాన్ని ఇంటికి పంపేద్దామని, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పిలుపునిచ్చారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద 23వ రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో కందికుంట వెంకట ప్రసాద్ ఆయన సతీమణి కందికుంట యశోధ దేవి మద్దతు పలికారు. అనంతరం కందికుంటవెంకటప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ.. తెలుగు ప్రజల అభ్యున్నతి కొరకు చంద్రబాబు నాయుడు చేసిన కృషిని ప్రపంచ వ్యాప్తంగా తెలుగువారు గుర్తుంచుకుని ఆయన అక్రమ అరెస్టును నిరసిస్తూ స్వచ్ఛందంగా రోడ్లపైకి వచ్చి నిరసన కార్యక్రమాలు చేస్తున్నారని, అందులోభాగంగా పట్టణంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు దళిత సంఘం నాయకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మద్దతుపలకడం గొప్ప విషయం అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌లో ఎటువంటి అవినీతి జరగకపోయినప్పటికీ సైకో ముఖ్యమంత్రి కుట్ర పూరితంగా చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయడం దౌర్భాగ్యమన్నారు. సామాన్య ప్రజానీకం చంద్రబాబు అక్రమ అరెస్టుపై ప్రశ్నిస్తున్నారని, వైకాపా పెద్దల్లో మాత్రం చలనం లేదని ఆరోపించారు. జగన్‌కు ఉన్న అవినీతి మరక ఇతరులకు అంటించాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. వచ్చే రోజుల్లో వైకాపాకు గట్టిగా బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

చంద్రబాబును బేషరతుగా విడుదల చేయాలి

- సత్యమేవ జయతే దీక్షలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి

నిరసన దీక్షలో మాజీ ఎమ్మెల్యేప్రభాకర్ చౌదరి, లాయర్లు, ఇతర సంఘాల నాయకులు

అనంతపురం, అక్టోబర్ 2 ప్రభాతవార్త బ్యూరో

ప్రజల ఆగ్రహ జ్వాలలకు బలికాక తప్పదని, అధికారం శాశ్వతం కాదని జగన్‌రెడ్డి గుర్తుంచుకోవాలని అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి పేర్కొన్నారు. సోమవారంమాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాజమండ్రి జైల్లో చేస్తున్న సత్యమేవ జయతే దీక్షకు మద్దతుగా రాంనగర్ పెట్రోల్ బంక్‌కు పక్కన ఉదయం 7 గంటల నుంచి మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి సత్యగ్రహ దీక్ష చేశారు. జనసేన నాయకులు మద్దతు త ఎలిపి దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చౌదరి మాట్లాడుతూ.. అక్రమంగా కేసు నమోదు చేసి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ఇప్పటికే 20 రోజులు పాటు జైలో ్ల ఉంచారని, ప్రజల ఆగ్రహజ్వాలలు కట్టలు తెంచుకోక మునుపే భేషరతుగా విడుదల చేయాలన్నారు. నువ్వు 16 మాసాలు జైల్లో ఉండి అందరి మీద ఆ బురద అంటించాలని చూస్తున్నావని, అధికారం శాశ్వతం కాదని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. దీక్షలో జనసేన నాయకులు పెండ్యాల శ్రీలత, పద్మావతి, కుళ్లాయమ్మ, జయలక్ష్మి, డిష్ నాగరాజు, దాసరి శ్రీధర్, డాక్టర్ మైనుద్దీన్, వన్నూరు, డాక్టర్ లక్ష్మి ప్రసాద్, రంగావారి, మనోహర్, నెట్కాన్ చంద్ర, శ్రీనివాస్‌రెడ్డి, సుభాస్ చంద్రబోస్, ఉన్నారు.

వలువురి సంఘీభావం.. బాబుకి తోడుగా ఒక నియంతపై పోరాటానికి మేము సైతం అని పలువురు టిడిపి శ్రేణులు సంఘీభావం ప్రకటించారు. జనసేన నాయకులు భవాని రవికుమార్, టిడిపి సీనియర్ నాయకులు గడ్డం సుబ్రహ్మణ్యం, సరిపూటి సూర్యనారాయణ, బాంబే డయింగ్ నాగన్న, తలారి ఆదినారాయణ, సాకే గంపన్న, దేవళ్ల మురళీ, మారుతికుమార్‌గౌడ్, గాజుల ఆదెన్న, గౌస్, సరిపూటి రమణ, నారాయణస్వామి యాదవ్, జెయం బాషా, రాజారావు, సుధాకర్ యాదవ్, గోపాల్‌గౌడ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వలువురు న్యాయవాదుల సంఘీభావం : గురుప్రసాద్, విజయ్‌కుమార్, తిరుపతినాయుడ, దాసరి శ్రీధర్, బుడాన్, నరసింహులు, లేపాక్షినాయుడు, వెంకటేష్, నాగన్న, రామగోపాల్ తదితరులు సంఘీభావం తెలిపిన వారిలో ఉన్నారు.

సంఘీభావం తెలిపిన కుల సంఘాల నాయకులు : కెపి నారాయణస్వామి, దాసగాని కుళ్లాయప , ఆనంద్, చిన్న పెద్దన్న, సత్తి, రమేష్, చెన్నకేశవులు, హనుమంతరావు, ప్రకాష్, సత్యరాజ్ పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా కొవ్వొత్తుల వెలుగుతో నిరసన

అనంతపురం, అక్టోబర్ 2 ప్రభాతవార్త బ్యూరో

నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు, రిమాండ్‌కు నిరసనగా బాబుకోసం-మేము సైతం అంటూ అనంతపురం అరవిందనగర్‌లోని నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి మాజీ మంత్రి పరిటాల సునీత కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు.

గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం జగన్‌తోనే సాధ్యం

- ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ

నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే

పెనుకొండ, అక్టోబర్ 2 ప్రభాతవార్త

జాతిపిత మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ పేర్కొన్నారు. సోమవారం జాతిపిత గాంధీజీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రిజయంతి సందర్భంగా ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతి, అహింసను ఆయుధాలుగా చేసుకుని బ్రిటీష్ వారి నుంచి దేశానికి విముక్తి కల్పించారని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగాఎంతో మందికి గాంధీజీ ఆదర్శ ప్రాయులయ్యారన్నారు. ఆయన చూపిన మార్గం ఎప్పటికీ అనుసరణీయమని తెలిపారు. మహాత్మా గాంధీ బాటలోనే నడుస్తూ రాష్ట్రంలో అనేక మార్పులను తీసుకొచ్చారనిచెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు. అందులో భాగంగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలోజడ్పిటిసి గుట్టూరు శ్రీరాములు, మున్సిపల్ చైర్మన్ ఉమర్ ఫరూక్, వైస్‌చైర్మన్ సునీల్‌కుమార్, వైశాలి జయశంకర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ బోయ నరసింహుల, బాబు, శ్రీరాములు, సద్దాం తయూబ్ తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం

- ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి

గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే

కదిరి, అక్టోబర్ 2 ప్రభాతవార్త

మహాత్మా గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మహాత్మా గాంధీ, మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేశానికి వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ నజిమున్నీసా సాధిక్, వైఎస్ఆర్‌సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

- అనంతపురంలో సేవ్ జర్నలిజం డే

- గాంధీ విగ్రహము వరకు ర్యాలీ

నిరసన తెలియజేస్తున్న జర్నలిస్టులు

అనంతపురం, అక్టోబర్ 2 ప్రభాతవార్త బ్యూరో

ఐజేయు ఆదేశాల మేరకు అనంతపురంలో ఏపియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో సోమవారం సేవ్ జర్నలిజం డే నిర్వహించారు. ప్రెస్‌క్లబ్ వద్ద నుంచి ర్యాలీగా వెళ్లి మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు. అనంతరం గాంధీ విగ్రహానికి విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ పయ్యావుల ప్రవీణ్ మాట్లాడుతూ.. జర్నలిస్టు నాయకులు దేశ వ్యాప్తంగా తమ సమస్యల పరిష్కారం కోసం సేవ్ జర్నలిస్ట్ డే నిర్వహిస్తున్నామన్నారు. యాజమాన్యం మార్పులతో పత్రిక స్వేచ్ఛ తగ్గిపోయిందని విలేకరులపై ఒత్తిడి పెరిగిందని వర్కింగ్ జర్నలిస్టు చట్టం రద్దు వేజ్ బోర్డు రద్దు దురదృష్టకరమని అన్నారు. సోషియల్ మీడియా విస్తరణతో కొత్త సవాళ్లు ఎదురవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐజేయు సభ్యులు ప్రభాకర్‌నాయుడు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులుమహ్మద్ రసూల్, ఏపియు డబ్ల్యూజె జిల్లా కమిటీ సభ్యులు లోకరాజు, చౌడప్ప, చలపతి, కెపి కుమార్, సీనియర్ జర్నలిస్టులు, వెటరన్ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మాగాంధీ జయంతి వేడుకలు

గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జిల్లా ఎస్పి , రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డికి స్వాగతం పలుకుతున్న దృశ్యం , జిల్లా పోలీస్ కార్యాలయం నందు గాంధీజి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అదనపు ఎస్పి ఎన్.విష్ణు తదితరులు

పుట్టపర్తి, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త

జాతిపిత మహాత్మాగాంధీ 154వ జయంతి వేడుకలను జిల్ల పోలీస్ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి శ్రీసత్యసాయి జిల్లా పరిధిలోని రోళ్ళ పర్యటనను పురస్కరించుకొని జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి మడకశిర సర్కిల్ కార్యాలయం నందు మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చం అందించి జిల్లాకు స్వాగతం పలికారు. అలాగే జిల్లా పోలీస్ కార్యాలయం నందు అదనపు ఎస్పి ఎన్.విష్ణు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శనీయంగా తీసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్‌పి జడ్.విజయ్‌కుమార్, ఆర్ఐలు రాజశేఖర్ రెడ్డి, టైటాస్‌చ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కదిరిలో ఎన్ఐఏ అధికారుల దాడులు

- కుటాగులకు చెందిన వ్యక్తి అదుపులోకి - పిస్తోల్‌తోపాటు 14 రౌండ్ల బుల్లెట్లు స్వాధీనం

సోదాలు నిర్వహిస్తున్న ఎన్ఐఏ అధికారులు ,ఎన్ఐఏ అధికారులు అదుపులోకి తీసుకున్న రామక్కగారి చంద్ర

కదిరి, అక్టోబర్ 2 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని కుటాగులలో సోమవారం ఎన్ఐఏ అధికారులు దాడులు నిర్వహించారు. మానవ హక్కులఉద్యమంలో కీలక పాత్ర వహిస్తున్న నాయకులు అనుమానితులపై ఎన్ఐఏ అధికారులు నిఘా పెట్టినట్లు విశ్వసనీయ సమాచారం. ఈకార్యక్రమంలో కుటాగుల్ల లోని ప్రగతి శీల నాయకుని రామక్కగారి చంద్ర ఇంట్లో ఎన్ఐఏ అధికారులు సోదాలు నిర్వహించి పిస్తోల్‌తో పాటు 14 రౌండ్ల బుల్లెట్లు స్వాధీనం చేసుకుని ఆ వ్యక్తిని విశాఖపట్నం కోర్టుకు ఎన్ఐఏ అధికారులు తరలించారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

-గ్రామసచివాలయం, రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే దుద్దుకుంట

సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి , ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

అమడగూరు, అక్టోబర్ 2 ప్రభాతవార్త

మండలంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, చినగానపల్లి రైతు భరోసా కేంద్రాన్ని కసముద్రం, మహమ్మదాబాద్ గ్రామాల్లో సచివాలయాలను సోమవారం పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గాంధీ జయంతి సందర్భంగా ఈ రోజు గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యమే స్థాపన లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాల వ్యవస్థలతో ప్రజల వద్దకే పరిపాలన తీసుకొచ్చారన్నారు. ప్రతి ఒక్కరు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు, కార్యకర్తలకు, సచివాలయాల సిబ్బందికి ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, ఎంపిపి గజ్జల ప్రసాద్‌రెడ్డి, జెడ్‌పిటిసి కవిత శంకర్‌రెడ్డి, తహశీల్దార్ వెంకటరెడ్డి, ఎంపిడిఒ మునెప్ప, మార్కెట్‌యార్డు వైస్‌చైర్మన్ నక్కల చిన్నప్ప, రాష్ట్ర హౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ శేషురెడ్డి, రాష్ట్ర బట్రాజుల కార్పోరేషన్ డైరెక్టర్ మధుసూదన్‌రాజు, రాష్ట్ర వడ్డెర్ల కార్పోరేషన్ డైరెక్టర్ ఉమారాజు, డాక్టర్ సురేష్, సహకార బ్యాంకు అధ్యక్షులు బొమ్మిరెడ్డి సూర్యనారాయణరెడ్డి, బొట్టుస్వామి, సర్పంచులు షబ్బీర్, శ్రీధర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, సరస్వతి, శంకర్, ఆదినారాయణ, రంగారెడ్డి, డీలర్ల సంఘం అధ్యక్షులు కొండారెడ్డి, ఎంపిటిసిలు పెద్దప్పయ్య, సూర్యనారాయణరెడ్డి, లక్ష్మీపతి, శ్రీరాములు, నాగరాజు, నారాయణ, సచివాలయం కన్వీనర్లు హరినాథ్‌రెడ్డి, జయప్ప, దొడ్డప్ప, మండల బూత్ కన్వీనర్ జెసిబి నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు పేరవాండ్లపల్లి ఎస్‌పాల్, వెంకటరెడ్డి, రవీంద్రారెడ్డి, శ్రీనివాసరెడ్డి, రాజారెడ్డి, సచివాలయం సిబ్బంది, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గాంధీ నేర్పించిన విలువలను ఆదర్శంగా తీసుకోవాలి

-ఖైదీలకు ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తాం- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి




సమావేశంలో మాట్లడుతున్న జిల్లా కలెక్టర్ గౌతమి, ఖైదీలతో కలెక్టర్,ఇతర అదికారులు

బుక్కరాయసముద్రం అక్టోబర్ 2 ప్రభాతవార్త

మహాత్మాగాంధీ నేర్పించిన విలువలను,ఆయన జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శవంతంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. సోమవారం బుక్కరాయసముద్రం మండలంలోని ఖైదీల వ్యవసాయ క్షేత్రంలో మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఖైదీల సంక్షేమ దినోత్సవం కార్యక్రమంలో వారితోపాటు జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి జి.దీన,నాబార్డ్ జిల్లా డెవలప్మెంట్ మేనేజర్ కె.అనురాధ,ఏఆర్ అడిషనల్ ఎస్పీ ఎ.హనుమంతు,ఖైదీల వ్యవసాయ క్షేత్రం పర్యవేక్షణాధికారి కె.చిన్నారావు ముఖ్య అతిథితులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగ జిల్లా కలెక్టర్ మాట్లడుతు గాంధీజయంతిని పురస్కరించుకొని మహాత్ముడు పాటించిన విలువలను పాటిస్తూ ప్రతి ఒక్కరూ ఆయన బాటలో నడవాలన్నారు.ప్రతి ఒక్కరి జీవితంలో కష్టాలు ఉంటాయని ఎవరి జీవితం పూలబాట కాదని కష్టాలను తట్టుకొని వ్యక్తిత్వం నిలబెట్టుకొని పోరాడి విజయం సాదించిన వ్యక్తి గొప్పవారు అవుతారన్నారు.విజయం సాదించిన ప్రతి ఒక్కరి చరిత్రను చూస్తే వారు ఎంత కష్టపడ్డారో తెలుస్తుందన్నారు.ఏరంగంలో చూసుకున్నా అటుపోట్లు ఉంటాయని అందులో ఒంటరిగా పోరాడి ఎందరో గెలుపొంది ఉంటారని వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.మహత్ముడు చెప్పినచెడు వినకు,చెడు మాట్లడకు,చెడు చూడకు అనే వాటిని గాంధీ సిద్దాంతాలను పాటించాలని గాంధీ నేర్పించిన విలువలు ఆదర్శవంతమైన జీవితాన్ని మనం పాటించాలన్నారు.అది మనల్ని విజయం వైపు తీసుకెళ్తుందన్నారు. ఖైదీల వ్యవసాయ క్షేత్రంలో ఉన్న 39 మంది ఖైదీలు త్వరలోనే సత్ప్రవర్తనతో విడుదలై సమాజంలో గౌరవంగా జీవించాలని సూసించారు.ఖైదీలకు ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు.ప్రభుత్వం నుంచి అందిస్తున్న శిక్షణలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఖైదీలకు ఏ అవసరం ఉన్న అధికారులు అందుబాటులో ఉంటామన్నారు.ప్రభుత్వ పథకాలు వారికి ఉయయోగపడేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు జైలర్ మధుసూదనరెడ్డి,తహశీల్దార్ రమాదేవి,సిఐ నాగార్జునరెడ్డి,ఖైదీల వ్యవసాయ క్షేత్ర సిబ్బంది తదితిరులు పాల్గొన్నారు.

జాతి పితకు నివాళి అర్పించిన ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి

గాంధీ జీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే తదితరులు ,ఎమ్మెల్యేని సన్మానిస్తున్న కొత్త కన్వీనర్లు, నూతన కమిటీ సభ్యులు

అనంతపురం, అక్టోబర్ 2 ప్రభాతవార్త బ్యూరో

జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పిలుపునిచ్చారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని సోమవారం అనంతపురంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో రాప్తాడు నియోజకవర్గంలోని ఎంపిపిలు, జడ్పిటిసి సభ్యులు, పార్టీ మండల కన్వీనర్లు, ఇతర ముఖ్య నాయకులతో కలిసి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్య, ఆర్థిక, కుల సమానత్వంతోనే గ్రామ స్వరాజ్యం సాధ్యమనే గాంధీ మాటలను గుర్తు చేశారు. గాంధీ కలలను రాష్ట్రంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం సాకారం చేస్తోందన్నారు. సచివాయాల వ్యవస్థ, వాలెంటీర్ల వ్యవస్థ ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ స్వరాజ్యానికి నాంది పలికారన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన 6 మండలాల కొత్త కన్వీనర్లు, నూతన కమిటీ సభ్యులు

రాప్తాడు నియోజకవర్గంలోని అన్ని మండలాల వైఎస్ఆర్ సిపి కొత్త కన్వీనర్లు, అనుబంధ సంఘాల కమిటీల్లో చోటు దక్కించుకున్న నాయకులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాస్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు.

ముగిసిన మన్యం జిల్లా సాయిభక్తుల సాంస్కృతిక కార్యక్రమాలు

పుట్టపర్తి, అక్టోబర్ 02, ప్రభాతవార్త

భగవాన్ సత్యసాయి బాబా సన్నిధి పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో మన్యం జిల్లా పార్వతీపురం సాయిభక్తుల సాంస్కృతిక కార్యక్రమాలు మూడవ రోజైన సోమవారంతో ముగిశాయి. ఆఖరి రోజైన సోమవారం సాయిభక్తులైన యువకులు, మహిళలు 9 రకాల ఆత్మీయ పాటల రూపంలో సాయినామ స్మరణ చేస్తూ సంగీత సమర్పణ నిర్వహించారు. ముఖ్యంగా సత్యసాయి బాబాను కీర్తిస్తూ, బాబా వారి అవతార వైభాన్ని చాటుతూ నిర్వహించి ఈ సంగీత విభావరి సాయిభక్తులను పులకింపజేసింది. ఈ కార్యక్రమాల అనంతరం శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్ భక్తులకు వస్త్రాలు, ప్రసాదాలు అందించారు.